'రేపు సోమవారానిగ్గానీ భానోజీరావు ఉద్యోగం చార్జి తీసుకోడు. మొన్న శుక్రవారం ఊళ్ళో అడుగు పెట్టిన దగ్గర నుంచీ వీధులన్నీ తిరుగుతూనే వున్నాడు. ఏ పనీ లేకపోయిన పనిగట్టుకు మరీ తిరుగుతున్నాడు. ప్రాణాలన్నీ కళ్ళల్లోనే వున్నాయి అతనికి. ఆకలి కళ్ళతో కలవరిస్తూ ఊరంతా గాలిస్తూనే వున్నాడు. దేనికోసం వెతుకుతున్నాడో భానోజీరావు. అంత ఆతృతగా 'ఏమిటిది, ఊరంతా ఇంతలా మారిపోయింది,' అని అనుకుంటున్నాడేగాని ఆ మార్పు ఏమిటో సరిగ్గా తెలుసుకోలేకపోతున్నాడు. ఏమిటా మార్పు? అదే అతని ఆలోచన.

అడ్వకేట్ తిరుమలరావుగారు భానోజీరావు తండ్రిగారు. హైకోర్టు హైద్రాబాదు వచ్చిన తరువాత వారి కుటుంబమంతా మకాం మార్చినారు.అప్పటికి భానోజీరావు ఆ ఊళ్ళో హైస్కూలు చదువు పూర్తి చేశాడు.ఆ తర్వాత అతని చదువంతా హైద్రాబాదు లోనే జరిగింది. తిరిగి ఇంతకాలానికి తన చిన్ననాటి ప్రదేశాలు మళ్ళా మాస్తున్నాడు భానోజీరావు. ఒకప్పుడు ఇది ''స్వంత ఊరు'' ఇప్పుడు ఈ ఊళ్ళో తన 'స్వంతం' అన్నది ఏమిటో అది ఎక్కడ వున్నదో! అని వెతుకుతున్నాడేమో అతడు. దేనికోసం వెతుకుతున్నాయో అతని కళ్ళు అంత ఆతృతతో ఎవరికి తెలుసు?

ఆ ఇంటి ముందు నిలపడి అతడు, అలా చూస్తూ ఓ పావుగంట దాటివుంటుంది.ఒకప్పుడు అది వాళ్ళ స్వంత ఇల్లు. ఇరుగుపొరుగు వాళ్ళ పిల్లలంతా ఎప్పుడూ వాళ్ళ ఇంట్లోనే వుండేవారు, హాల్లో వున్న ఉయ్యాల వూగడానికి వంతులుపడుతూ. పిల్లల్లాగా పెంచేవారు తాతగారు పూలమొక్కల్ని. చేదోడువాదోడుగా యథా శక్తి తాతగారికి సహాయపడేవాడు భానోజీరావు. ఏదీ? ఏదీ ఆ నందివర్ధనం చెట్టు? సజ్జల కొద్దీ పువ్వులు పూసే మల్లెమొక్కలన్నీ ఏమైపోయాయో? సంపెంగి చెట్టు కనపడదేం? గులాబీల వరుసల దగ్గర ఆ సైకిల్ స్టేండ్ లేమిటి? ఏమిటో! అని బరువుగా ఊపిరి వదిలి వెనక్కి తిరిగాడు భానోజీరావు. ఎదురుగా కనిపించిన దృశ్యానికి అతడి ఆనందం ఏడుపు ముఖం పెట్టుకుంది. ఆ కనిపించినది భానోజీరావుకు అతి పరిచయం అయిన ఆట మైదానమే. చిన్నప్పుడ పిల్ల గుర్రంలాగా పరుగులు తీస్తూ తూరీగల్ని పట్టుకోవడానికి వుత్సాహంగా పరిగెత్తిన మైదానమే అది. చెడుగుడు ఆ మైదానంలోనే ఆడాడు. క్రికెట్,బాడ్మింటన్ల విద్యాభ్యాసం అక్కడే జరిగింది అతనికి. నిజానికి భానోజీరావు నేర్చుకొన్న అన్ని ఆటలకీ 'ఓ నమహః'లు అక్కడే దిద్దాడు. మైదానం పేరు చెబితే ఆకలి ఆవిరిలాగా ఎగిరిపోయేది. మైదానంలో వున్నంతసేపూ అదే ప్రపంచంగా అనిపించేది. ఆటల సందట్లో అమ్మ కూడా జ్ఞాపకం వచ్చేది కాదు. పిల్లలందరికీ అలాగే వుండేది. పువ్వుల వర్షంలాగా నవ్వులుకురిపిస్తూ వుండేదా మైదానం. మైదానం అంతా నిండుగా ఒక పిల్లల తల్లిలా వుండేది. ఇప్పుడూ నిండుగా పిల్లలంతా మైదానంలో ఆడుకుంటున్నారు. నవ్వులూ కురిపిస్తున్నారు కూడా- అయినా ఏదో మార్పు వున్నట్టు అనిపించింది భానోజీరావుకి. అడుగులు పొడిగిస్తూ వెళ్ళి మైదానం అంచున ఓ బెంచీ మీద కూర్చున్నాడు.


## మినీకథ-

### యర్రమిల్లి అమృతవల్లి

మైదానంలో ఆటలూ పరుగులూ, కేకలూ, నవ్వులూ అప్పటిలాగే అన్నీ వున్నాయి చూడటానికి అప్పటికీనూ.

కానీ, కానీ, ఏమిటో మరి కావలసిందేదో కనిపించ

# స్మృతి తరంగం



కుండా వున్నట్టుంది భానోజీరావుకి. అలా చూస్తూ గతంలోకి ఆనాటి లేతదనం లోతుల్లోకి మెల్లిమెల్లిగా జారిపోయాడు.

ధమకు ధమా, టమకుటమా,

టమకు టమా, ధమకు ధమా, ఝుణకు ఝుణా

పులి, పెద్దపులి.

బెంగాల్ టైగర్.

బెంగాల్ టైగర్ పైడితల్లి.

అమ్మవారి సంబరాలప్పుడు జరిగే పులి వేషాలు గుర్తుకువచ్చాయి. ఆ సంబరాలని చూడటానికి ఎక్కడెక్కడ నుంచో దగ్గర బంధువులూ, దూరపు బంధువులూ, పరిచయస్థులూ - వారి బంధువులూ, అందరూ పండుగన్నాళ్ళూ వాళ్ళ చుట్టాలే లాయరుగా వృత్తి చేస్తున్న వాళ్ళకి రకరకాల బంధువులు వుంటారేమో! లాయరుగా పేరు సంపాదించడానికీ, నాల్గు రాళ్ళు పోగుచేసుకోవడానికీ ఇటువంటి సంబరాలు ఏటేటా జరుగుతూనే వుండాలేమో!

ఏమిటో ఆ చుట్టాలు.

ఎవరో వాళ్ళందరూనూ.


ఏమైపోయారో ఇప్పుడు వాళ్ళంతా?

ఎవరు వచ్చినా, రాకపోయినా పిల్లల్తో అత్తయ్య ప్రతీ ఏటా పండుగకి వచ్చేది.భానోజీరావుకి అత్తయ్య కొడుకు సూర్యం ఒక ఎత్తు మిగతా చుట్టాలంతా ఒక ఎత్తు. అలా వుండేది వాళ్ళిద్దరి మధ్యా స్నేహం. పండుగలన్నాళ్ళూ అర్ధరాత్రి వరకూ ఊరి మీదే వుండేవారు వాళ్ళిద్దరూ. జట్లు, జట్లుగా పులి వేషగాళ్ళు, పగటివేషగాళ్ళు, చక్కభజనగాళ్ళూ వాళ్ళ ఇంటి ముందు ఎవరి చమత్కారాలనీ, చాకచక్యాలనీ ప్రదర్శించేవారు. వాళ్ళందరికీ తాతగారి చేత పండుగ ఇనాములు ఇప్పించేవారు నాన్నగారు.

తాతగారు పండిపోయిన మీసాలూ,తెల్లటి పంచె, కమీజూ, మెడచుట్టూ జరీ కండువా. వసిష్టులవారు ఈ రోజుల్లో వుండి వుంటే వాళ్ళ తాతగారిలాగే వుండే వారేమో అనుకున్నాడు భానోజీరావు. తాతగారికి పూల మొక్కల మీద ఎంత అభిమానమో అంతకు తీసిపోని వుత్సాహం యువతరం మీద వుండేది. ఏది ఏమైనా రోజూ సాయంకాలం 'గుంమ్మా' దగ్గర భైఠాయించి

యువకులతో వుత్సాహంగా ఏవేవో చర్చిస్తూ వుండేవారు తాతగారు. మంగలి వెంకటస్వామి పెళ్ళాన్ని జటకా సాయిబు మస్తాను లేపుకు పోయిన వుదంతం మొదలూ, ఏదుపంది ముళ్ళల్లాటి జుట్టుని కూడా మెత్తగా వుంగరాల జుట్టులా మార్చడానికి అమెరికా వాడు అప్పుడే కనిపెట్టిన యంత్రం వరకూ చర్చలు సాగుతూనే వుండేవి.

గుంమ్మీ గుర్తుకు రాగానే భానోజీరావు బెంచీ మీంచి లేచి అటువైపు బయల్దేరాడు. అప్పటిలాగానే ఇప్పుడూ వున్నారు మనుషులుకూడా-ఏవేవో చర్చించుకుంటూ తాతగారు వుండేటప్పుడు గుంమ్మీకి అదొక నిండు తనం వుండేది.ఇప్పుడు వీళ్ళూ మాట్లాడుతూనే వున్నారు, నవ్వుతూనే వున్నారు. కానీ అప్పట్లో వుండే ప్రత్యేకత ఇప్పుడు ఇక్కడ కనిపించడంలేదు భానోజీరావుకి. ఏమిటో ఆ ప్రత్యేకత మరి? గుంమ్మీ వెనకాల చెరువులో నాచు ఇప్పుడూ పచ్చగానే వున్నది. బిందెలతోనూ కుండలతోనూ నీళ్ళు తీసుకెళుతూనే వున్నారు. పక్కనే వున్న కోవెలలో వచ్చే పోయే జనం అప్పట్లాగే ఇప్పుడూ గంటలు మోగిస్తున్నారు.'ఖంగు'మని చప్పుడే గానీ అప్పట్లో.వినిపించిన భక్తి స్వరాలు ఆ గంటల్లో లేవు ఇప్పుడు. కొత్త గంటలు పెట్టారో, లేక పోతే పాత గంటలే కొత్త స్వరాలు నేర్చుకున్నాయో తెలియడంలేదు భానోజీరావుకి. తాతగారు లేని గుంమ్మీ రాజుగారులేని దర్బారులా అనిపించింది. ఇంక అట్టేసేపు అక్కడ వుండాలనిపించలేదు అతనికి. తిరిగి వెళ్ళి మైదానం బెంచీమీదే కూర్చున్నాడు భానోజీరావు.




ఆటలూ, పరుగులూ, నవ్వులూ.

నవ్వులూ, పరుగులూ, ఆటలూ.

ఇంతలో ఆరేళ్ళ కుర్రాడొకడు మంద మందంగా ఎగురుతున్న తూరీగని పట్టుకొండానికి మెత్త మెత్తగా పాదాలు వేస్తూ వుంటే భానోజీరావు పెదాలు సంపెంగి రేకుల్లా విడిగులాబీల ఎర్ర రంగు పూసుకున్నాయి. అతని గుండెల్లో ఏదో మెల్లిగా కదిలింది. చిన్ననాటి చురుకుదనం భానోజీరావు కళ్ళనొకసారి తుడుచుకుంది. అతని శరీరం బెంచీమీదే కూర్చున్నా, మనసు

తూరీగని వెంటాడుతూ బయల్దేరింది. అప్పుడు ఆరేళ్ళ భానోజీరావు కళ్ళకి అంతా ఆనందంగానే కనిపించింది. పిల్లల ఆటల్లో జీవం కనిపించింది. నవ్వుల్లో సంగీతం వినిపించింది.మైదానంలో వున్న బెంచీలమీద కూర్చున్న వాళ్ళందరూ తెల్లటి పంచె, కమీజు, మెళ్ళో జరీ కండువాలతో తాతగార్లాగే కనిపించారు.ఏమిటిలా మారి పోయింది? అనుకుంటూ బెంచీ మీద కూర్చున్న మేజిస్ట్రేటు భానోజీరావు మెదళ్ళో ఒక మెరుపు మెరిసింది. సంపెంగిరేకులు మరి కొంచెంవిడాయి. అయితే మరి మార్పు సంగతో! ఆ ప్రశ్న ఇప్పుడు భానోజీరావు మెదళ్ళోలేనేలేదు.మరైతే మార్పు ఏమై నట్టూ? ఎక్కడ వున్నట్టూ? "తాతగారూ, మీ చిన్నప్పుడు ఎన్ని తూరీగల్ని పట్టుకున్నారు? చెప్పరూ?" అన్న మనుమడి ప్రశ్నకి తూరీగ వెనకాల పరిగెడుతున్న ఆరేళ్ళ భానోజీరావు తిరిగొచ్చి తనలోకలవడంజరిగింది. ఈ మూడు రోజులై వెర్రిగా వెతుకుతున్నదేదో దొరికిందన్న ఆనందంతో భానోజీరావు కళ్ళు చెమ్మగిల్లాయి.



శ్రీ మహాలక్ష్మి వారి వెరైటీ నవలలు!
సెప్టెంబర్ 20 విడుదల!

పోస్టుబాక్సు నెం-1807-మల్లాది వెంకటకృష్ణమూర్తి ....రూ.15/-
కరిగిన ముత్యం (డైరెక్ట్ నవల)-'మీరా' లక్ష్మి ........రూ.20/-
మీరా - లక్ష్మి ........................రూ.30/-
వింత మనుషులు-వసుంధర ....................రూ.18/-
వాడిన మల్లెలు-వేట్పూరి సుభద్రాదేవి ............రూ.15/-
విషసర్పాలు (ఆ.ప.న సీరియల్)-సికిందర్ ..........రూ.18/-
కళ్యాణదుర్గం (ఆ.ప.న సీరియల్) బొమ్మిడి అచ్చారావు...రూ.20/-
వారసులు - మాదిరెడ్డి సులోచన ..............రూ.20/-

నేడే అడ్వాన్సుతో మీ ఆర్డరును పంపండి!

శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్
మ్యూజియం రోడ్, విజయవాడ-2 ఫోన్:63322

నూతన యవ్వనం పొందండి
సంతానవంతులు కండి !
చర్మ వ్యాధులనుండి
విముక్తులు కండి !



దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, దాంపత్య సుఖము లేక పోవుట, ఉబ్బసము, మేహ మచ్చలు, మొదలగు సమస్త దీర్ఘ వ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స !
పోస్టు ద్వారా చికిత్స కలదు.

క్యాంపులు: *ప్రతి ఆదివారం భీమవరం—షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6-30 గంటల వరకు
*ప్రతినెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి—హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు.

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేదభిషక్, సెక్స్ స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ – 521 301
ఫోన్స్ : ఆఫీసు : 522 నివాసం : 540